# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 314 | వరంగల్ | శుక్రవారం, 25 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02






## విద్యార్థినులను కరిచిన ఎలుకలు

■ **పాలకుర్తి గురుకులంలో ఘటన**

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం రాత్రి ఎలుకలు కుట్టడంతో 14 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. రాత్రి భోజనం చేసి నిద్రపోయిన విద్యార్థినులకు చేతులు, కాళ్లపై ఎలుకలు కరిచినట్లు గుర్తించారు. ఏమవుతుందన్న ఆందోళనతో ఉన్నట్టుండి అనేకమంది విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. ఉదయం ప్రిన్సిపాల్ వరలక్ష్మికి తెలపగా, వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్లు ఇప్పించారు. పాఠశాల పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం, మురుగునీరు కాల్వల వల్ల ఈ సమస్య తలెత్తిందని సిబ్బంది తెలిపారు. శుభ్రం చేసి ఇలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# హోరాహోరీగా రగ్బీ పోటీలు

■ **విజేతలుగా నిలిచిన క్రీడాకారులు**

■ **ముగిసిన జిల్లా స్థాయి అస్మిత రగ్బీ టోర్నమెంట్స్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ టోర్నమెంట్స్ పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామ ZPHS పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. 15 సంవత్సరాల బాలికల విభాగంలో 12 జట్లు, 18 సంవత్సరాల బాలికల విభాగంలో 8 జట్లు పాల్గొన్నారు. క్రీడాకారులు హోరాహోరీగా పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. 15 సంవత్సరాల బాలికల విభాగం ప్రథమ బహుమతి: MJP రఘునాథ్‌పల్లి, ద్వితీయ బహుమతి: KGBV పాలకుర్తి, తృతీయ బహుమతి మహర్షి విద్యా మందిర్, చెన్నూరు, 18 సంవత్సరాల బాలికల విభాగం ప్రథమ బహుమతి: KGBV పాలకుర్తి, ద్వితీయ బహుమతి: TG TWRS, గూడూరు, తృతీయ బహుమతి: MJP రఘునాథ్‌పల్లి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసినట్టు జనగామ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రగ్బీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శేషు, గౌరవ అధ్యక్షులు కొండ రవి, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమల్లు, ప్రధాన కార్యదర్శి బాలబోయిన సందీప్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రావుల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శులు జోడు సంతోష్, మాచర్ల సుష్మిత, కోశాధికారి బాలబోయిన నరేష్, కమిటీ సభ్యులు కొంతం కుమార్, పెంతలా శరత్, ఉలెంగల మాధవి, ఐలపాక గీత, బెల్లంకొండ సాయికుమార్, మొగలగాని నరేష్, జోగు వెంకన్న, నోముల శ్రీకాంత్, చిట్యాల రఘు, ఎలిగేటి సోమన్న, అరకల సతీష్, జిట్టబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341